TG/TEL/25/A3731

# నిజం

దృష్టి తెలుగు న్యూస్

WANTED

రిపోర్టర్లు కావలెను

నిజం దృష్టి తెలుగు న్యూస్

దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-142 | పేజీలు:-4 | సోమవారం 04- 05 - 2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు

- ఇజ్రాయెల్‌పై హిజ్బుల్లా ఫైబర్ ఆప్టిక్ డ్రోన్ల వినియోగం
- ఎలక్ట్రానిక్ జామింగ్‌కు చిక్కని కొత్త తరహా ఆయుధాలు
- డ్రోన్ దాడిలో ఇజ్రాయెల్ సైనికుడి మృతి, పలువురికి గాయాలు
- ఈ డ్రోన్లను ఎదుర్కోవడానికి వలలు ఏర్పాటు చేస్తున్న ఇజ్రాయెల్
- చౌకైన ఈ డ్రోన్లను 'అదృశ్య కిల్లర్లు'గా అభివర్ణన



ఇజ్రాయెల్‌తో కొనసాగుతున్న ఘర్షణలో హిజ్బుల్లా సరికొత్త, ప్రమాదకరమైన ఆయుధాన్ని ప్రయోగిస్తోంది. ఎలక్ట్రానిక్ జామింగ్‌కు ఏమాత్రం చిక్కని ఫైబర్ ఆప్టిక్ గైడెడ్ క్వాడ్‌కాప్టర్ డ్రోన్లతో దాడులకు పాల్పడుతూ ఇజ్రాయెల్ సైన్యాన్ని (ఐడీఎఫ్) ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇటీవల జరిపిన ఇటువంటి దాడిలోనే 19 ఏళ్ల ఐడీఎఫ్ సార్జెంట్ ఇడాన్ ఫూక్స్ మరణించగా, మరికొందరు సైనికులు గాయపడ్డారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను హిజ్బుల్లానే - మిగతా 2 లో

## తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు..?

- వీరికే మంత్రులుగా అవకాశం..!
- తెలంగాణలో క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు ముహూర్తం ఫిక్స్ అయ్యిందా..!
- మే నెలలో మంత్రివర్గాన్ని విస్తరించాలని సీఎం డిసైడ్ అయ్యారా..!
- ఇప్పటికే అధిష్ఠానానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు పంపించి ఓకే చేయించుకున్నారా..!
- ఇదే సమయంలో రెవెన్యూ శాఖ కావాలని అధిష్ఠానానికి ముగ్గురు సీనియర్ల లేఖలు సైతం రాశారా..!
- ఈసారి పలువురు మంత్రులను తప్పించి.. కొత్త వారికి అవకాశం ఇస్తారనే చర్చ సైతం జరుగుతోందా..!




తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు..? వీరికే మంత్రులుగా అవకాశం..! తెలంగాణ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణకు ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. మే నెలలో మంత్రివర్గంలో మార్పులు చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం కేబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులను భర్తీ చేస్తునే మంత్రి వర్గాన్ని భర్తీ చేస్తూనే ప్రస్తుతం మంత్రివర్గంలో శాఖల మార్పుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. శాఖల మార్పుపై ఇప్పటికే అధిష్టానానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు పంపినట్లు సమాచారం. రెవెన్యూ శాఖ కావాలని అధిష్టానానికి ముగ్గురు సీనియర్ మంత్రులు లేఖలు రాశారు. శాఖల మార్పుతోపాటు మంత్రివర్గంలో కొత్త వాళ్లకు అవకాశంతో పాటు పాత వారిని తొలగిస్తారన్న ప్రచారంతో టెన్షన్ నెలకొంది. అయితే ఈసారి మంత్రి పదవి రేసులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారని ప్రచారం సాగుతోంది. అలాగే ఎమ్మెల్సీ విజయశాంతి పేరును కూడా హైకమాండ్ సీరియస్‌గా పరిశీలిస్తున్నట్టు ఢిల్లీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం కేబినెట్‌లో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ఈ పదవుల కోసం అరడజన్ కు మందికి పైగా నేతలు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లాంటి నేతలు మంత్రి పదవి కోసం హైకమాండ్‌పై ఒత్తిడి కూడా పెంచుతున్నారు. గతంలో పార్టీ హైకమాండ్ మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు. మే నెలలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం నేపథ్యంలోనే మంత్రి రాజ్ గోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం

## సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు


రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ



- ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఘాటైన బహిరంగ లేఖ
- జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- 10 వేల కోట్ల బకాయిలు చెల్లించకుండా పథకానికి ఎసరు పెడుతున్నారని విమర్శ

విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరిక తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై - మిగతా 2 లో

## కవిత పార్టీపై కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు



- కవితతో పార్టీ ఎవరు పెట్టించారో అందరికీ తెలుసన్న కేఏ పాల్
- అందుకే ఆ పార్టీలో మాజీలు చేరడం లేదని వ్యాఖ్య
- కవిత సీఎం పదవి అడిగితే తండ్రి నిరాకరించారన్న పాల్
- యుద్ధం ఆపేందుకు ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానన్న కేఏ పాల్

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధినేత్రి కవితపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా - మిగతా 2 లో

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం

విజయవంతంగా నింగిలోకి 'మిషన్ దృష్టి'



- బెంగళూరు స్టార్టప్ గెలాక్సీఐ స్పేస్ 'మిషన్ దృష్టి' శాటిలైట్ విజయవంతం
- స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రయోగం
- దేశంలోనే ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌గా రికార్డు
- ఇది భారత యువత ఆవిష్కరణల పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనమన్న ప్రధాని మోదీ
- ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ టెక్నాలజీ కలిగిన శాటిలైట్‌గా గుర్తింపు

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. బెంగళూరు కేంద్రంగా - మిగతా 2 లో

## సీట్లు, మ్యాజిక్ ఫిగర్ లెక్కలు ఇవే!

- మరికొన్ని గంటల్లో 5 రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు
- 140 సీట్లు. మ్యాజిక్ ఫిగర్ 71. (విజయ్ విజయం)
- ఐతే.. కౌంటింగ్ మొదలైన 2, 3 గంటల్లోనే ఆధిక్యాలను బట్టీ..
- సో.. మనకు థ్రిల్ మొత్తం మధ్యాహ్నం లోపే ఉంటుంది
- మరికొన్ని గంటల్లో 5 రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు మరికొన్ని గంటల్లో దేశ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయి




మరికొన్ని గంటల్లో 5 రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు మరికొన్ని గంటల్లో దేశ రాజకీయాలు కీలక మలుపు తిరగబోతున్నాయి. మే 4 సోమవారం ఉదయం 8 గంటల నుంచి అసోం, కేరళ, తమిళనాడు,

## తమిళనాడులో ఫలితాలకు ముందే టెన్షన్

రిసార్ట్ రాజకీయాలకు విజయ్ పార్టీ సిద్ధం



- తమిళనాడులో హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందన్న అంచనాలు
- ఫలితాలకు ముందే రిసార్ట్ రాజకీయాలకు సిద్ధమైన విజయ్ పార్టీ
- గెలిచిన ఎమ్మెల్యేలను మహాబలిపురం రిసార్టుకు తరలించేందుకు ఏర్పాట్లు
- ఎమ్మెల్యేలు చేజారకుండా నటుడు విజయ్ ముందస్తు వ్యూహాలు
- కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రత పెంచాలని ఈసీని కోరిన టీవీకే

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడటానికి ఒక రోజు ముందుగానే రాష్ట్ర రాజకీయాలు - మిగతా 2 లో

## స్వదేశానికి రప్పించేందుకు వేగంగా చర్యలు



- మస్కట్ లో మహిళ వేదనకు స్పందించిన పవన్ కల్యాణ్
- మస్కట్‌లో వేధింపులకు గురవుతున్న అన్నమయ్య జిల్లా మహిళ
- రక్షించాలంటూ పవన్ కళ్యాణ్‌కు వీడియో ద్వారా విజ్ఞప్తి
- వెంటనే స్పందించి అధికారులకు డిప్యూటీ సీఎం ఆదేశాలు
- భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు

కుటుంబ పోషణ కోసం మస్కట్ వెళ్లిన ఓ తెలుగు మహిళ అక్కడ తీవ్ర వేధింపులకుగురవుతూ, - మిగతా 2 లో

## ఏపీలో విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్




- వేసవిలో విద్యుత్ కోతలు ఉండొద్దన్న మంత్రి గొట్టిపాటి
- అధికారిక, అనధికారిక కోతలకు ఆస్కారం ఇవ్వొద్దని వెల్లడి
- పెరిగిన డిమాండ్ నేపథ్యంలో విద్యుత్ సంస్థల సీఎండీలతో మంత్రి సమీక్ష

సమస్యలు తలెత్తితే వెంటనే పునరుద్ధరించాలని సూచన విద్యుత్ వినియోగదారులకు ఏపీ సర్కార్ - మిగతా 2 లో

## ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం

- ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ బంపర్ న్యూస్
- ఏపీలోని కూటమి సర్కార్ ప్రభుత్వ ఉద్యోగులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పింది.
- ఉద్యోగుల ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం తీసుకుంది.
- త్వరగా ప్రమోషన్ల ప్రక్రియను కొలిక్కి తేవాలని అధికారులను ఆదేశించింది.




పూర్తి వివరాల్లోకి వెళ్తే..

- ఎన్టీఆర్, పవన్, విజయ్ సహా రాజకీయ పార్టీలు పెట్టిన హీరోలు వీళ్లే..

ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ బంపర్ న్యూస్.. ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం ప్రభుత్వ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వారి ప్రమోషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. మే 4, సోమవారం

నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 04- 05 - 2026

## స్వదేశానికి రప్పించేందుకు వేగంగా చర్యలు

మొదటిపేజీ తరువాయి – తనను కాపాడాలంటూ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు పంపిన వీడియో సందేశంపై ఆయన తక్షణమే స్పందించారు. ఆమెను వెంటనే స్వదేశానికి రప్పించాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం గ్రామానికి చెందిన దూదేకుల షెహనాజ్ అనే మహిళ, పని చేసే చోట యజమానుల వేధింపులు తాళలేకపోయింది. "పవన్ కల్యాణ్ అన్నా కాపాడన్నా" అంటూ రోదిస్తూ ఆమె సోషల్ మీడియా ద్వారా పంపిన వీడియో ఉప ముఖ్యమంత్రిని కదిలించింది. తనకు తిండి, నీళ్లు కూడా పెట్టకుండా కొడుతున్నారని, ప్రాణాలు పోయేలా ఉన్నాయని ఆమె తన ఆవేదనను వెలిబుచ్చారు. ఈ వీడియో చూసి చలించిన పవన్ కల్యాణ్, షెహనాజ్‌ను వెంటనే స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తన కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. దీంతో ఉప ముఖ్యమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. అధికారులు వెంటనే షెహనాజ్ భర్త ద్వారా ఒమన్‌లోని ఏజెంట్‌తో మాట్లాడారు. అదే సమయంలో, మస్కట్‌లోని భారత దౌత్య కార్యాలయాన్ని, భారత విదేశాంగ శాఖ అధికారులను సంప్రదించి, ఆమెను వీలైనంత త్వరగా భారత్‌కు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. షెహనాజ్‌ను సురక్షితంగా స్వదేశానికి రప్పించే ఈ ప్రక్రియను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.ఐ

## ఇజ్రాయెల్‌ను బెంబేలెత్తిస్తున్న హిజ్బుల్లా డ్రోన్లు

మొదటిపేజీ తరువాయి – స్వయంగా విడుదల చేసింది. సాధారణంగా డ్రోన్లను రేడియో సిగ్నల్స్ ద్వారా నియంత్రిస్తారు. ఇజ్రాయెల్ తన సాంకేతికతతో ఆ సిగ్నల్స్‌ను జామ్ చేసి డ్రోన్లను నిర్వీర్యం చేస్తుంది. అయితే, హిజ్బుల్లా వాడుతున్న ఈ కొత్త డ్రోన్లు ఆపరేటర్‌కు ఒక సన్నని ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌తో అనుసంధానమై ఉంటాయి. దాదాపు 15 కిలోమీటర్ల పొడవు ఉండే ఈ కేబుల్ కంటికి కనిపించకపోవడంతో, డ్రోన్‌ను గుర్తించడం, దానిపై దాడి చేయడం ఇజ్రాయెల్ సైన్యానికి కష్టంగా మారింది. చైనా లేదా ఇరాన్ నుంచి తెప్పించిన ఈ డ్రోన్లకు, రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో వాడిన ఫైబర్ ఆప్టిక్ పరిజ్ఞానాన్ని హిజ్బుల్లా జతచేసింది. ఈ డ్రోన్లు చాలా చిన్నవిగా ఉండి, గ్రెనేడ్ల వంటి పేలుడు పదార్థాలను మోసుకెళతాయి. వీటిని "చౌకైన, అదృశ్య, కచ్చితమైన కిల్లర్లు"గా అభివర్ణిస్తున్నారు. ఈ ముప్పును ఎదుర్కోవడానికి ఇజ్రాయెల్ సైన్యం సరిహద్దుల్లో వలలు, ఇతర భౌతిక అడ్డంకులు ఏర్పాటు చేస్తోంది. ఎలక్ట్రానిక్ యుద్ధంలో ఆరితేరినప్పటికీ, ఈ తక్కువ ఖర్చు ఆయుధం తమకు పెను సవాల్‌గా మారిందని, దీనిని ఎదుర్కొనేందుకు ఇంకా ప్రయత్నిస్తూనే ఉన్నామని ఇజ్రాయెల్ అధికారులు అంగీకరిస్తున్నారు.

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం

మొదటిపేజీ తరువాయి – పనిచేస్తున్న స్టార్టప్ 'గెలాక్సీఐ స్పేస్' అభివృద్ధి చేసిన 'మిషన్ దృష్టి' శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించారు. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలో ఇది ఒక కీలక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. సుమారు 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి', ఇప్పటివరకు ఒక భారతీయ ప్రైవేట్ సంస్థ నిర్మించిన అతిపెద్ద ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఆప్టోసార్' టెక్నాలజీ కలిగిన శాటిలైట్ కావడం విశేషం. ఈ విజయంతో గెలాక్సీఐ స్పేస్, అంతరిక్ష సాంకేతికతలో సరికొత్త హద్దులను చెరిపేస్తున్న స్టార్టప్‌ల సరసన నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. గెలాక్సీఐ వ్యవస్థాపకులు, యావత్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో స్పందిస్తూ, "మన అంతరిక్ష ప్రయాణంలో గెలాక్సీఐ వారి మిషన్ దృష్టి ఒక ప్రధాన విజయాన్ని సూచిస్తుంది. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ శాటిలైట్, భారతదేశంలో ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించడం మన యువత ఆవిష్కరణల పట్ల, దేశ నిర్మాణం పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. గెలాక్సీఐ వ్యవస్థాపకులకు, మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## తమిళనాడులో ఫలితాలకు ముందే టెన్షన్

మొదటిపేజీ తరువాయి – వేడెక్కాయి. హంగ్ అసెంబ్లీ ఏర్పడవచ్చన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల నేపథ్యంలో నటుడు సి. జోసెఫ్ విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కజగం (ఒఎఖ) పార్టీ అప్రమత్తమైంది. ఫలితాల అనంతరం తమ ఎమ్మెల్యేలు చేజారిపోకుండా ఉండేందుకు 'రిసార్ట్ రాజకీయాలకు' సిద్ధమవుతోంది. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం గెలిచిన ఎమ్మెల్యేలను మహాబలిపురం సమీపంలోని పూంజేరిలో ఉన్న ఓ ప్రైవేట్ రిసార్టుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 100 మందికి పైగా బస చేసేందుకు వీలుగా ఈ రిసార్టును సిద్ధం చేయాలని విజయ్ పార్టీ ముఖ్య నేతలకు సూచించినట్లు తెలిసింది. మే 4న ఫలితాలు వెలువడిన వెంటనే గెలిచిన అభ్యర్థులను ఇక్కడికి తరలించనున్నారు. గతవారం ఎగ్జిట్ పోల్స్ వెలువడిన తర్వాత విజయ్ తన పార్టీ అభ్యర్థులతో సమావేశమయ్యారు. గెలిచిన తర్వాత ఎవరూ ఎక్కడికీ వెళ్లవద్దని, వెంటనే పనైయూర్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయానికి రావాలని ఆయన స్పష్టం చేశారు. దీంతో పాటు, కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఎదురైనా ఎదుర్కొనేందుకు పార్టీ లీగల్ వింగ్‌ను కూడా అప్రమత్తం చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరాల్సిందిగా పార్టీ జనరల్ సెక్రటరీ ఆధవ్ అర్జునను విజయ్ ఆదేశించారు. మరోవైపు, అధికార డీఎంకే మాత్రం తాము అతిపెద్ద పార్టీగా అవతరించి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తోంది.

## ఏపీలో విద్యుత్ వినియోగదారులకు గుడ్ న్యూస్

మొదటిపేజీ తరువాయి – గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్రంలో వేసవి డిమాండ్ ఎంత పెరిగినా విద్యుత్ కోతలు విధించడానికి వీల్లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. అధికారికంగా గానీ, అనధికారికంగా గానీ ఎక్కడా కరెంట్ పోకూడదని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి విద్యుత్తు సంస్థల ఛైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లతో (సీఎండీలు) మంత్రి నిన్న టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. వేసవిలో విద్యుత్ సరఫరా పరిస్థితిపై సమీక్షించారు. రాష్ట్రంలో సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని చెబుతున్నప్పటికీ, కొన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు ఎందుకు వస్తున్నాయని మంత్రి అధికారులను ప్రశ్నించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ.. అధిక వేడి కారణంగా ట్రాన్స్‌ఫార్మర్లు ఫెయిల్ అవ్వడం, అకాల వర్షాలతో సాంకేతిక సమస్యలు తలెత్తడం వల్ల కొన్నిచోట్ల స్థానికంగా అంతరాయాలు ఏర్పడుతున్నాయని వివరించారు. కారణం ఏదైనా ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని మంత్రి సూచించారు. తాత్కాలికంగా సమస్యలు వచ్చినా యుద్ధప్రాతిపదికన స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా, అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.఑

## ప్రమోషన్ల అంశంపై కీలక నిర్ణయం



మొదటిపేజీ తరువాయి – నుంచి పదోన్నతి అంశంతో పాటు ఉద్యోగుల సర్దుబాటు ప్రక్రియను అమలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని ప్రభుత్వ విభాగాల్లో పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లను సోమవారం లోపే పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించింది. ముఖ్యంగా కమర్షియల్ టాక్స్ శాఖతో పాటు అన్ని హెచ్‌ఓడీల్లో గెజిటెడ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించింది. లోకల్ క్యాడర్ పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన కొత్త ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్ చట్టం అమల్లోకి రాకముందే ఈ ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అలానే భవిష్యత్తులో సీనియారిటీకి సంబంధించిన సమస్యలు తలెత్తకుండా చూసేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటుంది.ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి సర్కార్ బంపర్ న్యూస్.. ఈ క్రమంలోనే కూటమి సర్కార్ ప్రత్యేక క్లియరెన్స్ డ్రైవ్‌ను చేపట్టి.. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణయించిన తేదీలోగా పదోన్నతల వ్యవహారాన్ని పూర్తి చేయాలని సూచించింది. మరోవైపు చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదోన్నతుల అంశంలో ఈ–డీపీసీ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. పదోన్నతుల ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మరింత పారదర్శకం చేసింది. ఈ–డీపీసీ వల్ల ఏప్రిల్, ఆగస్టులో పదోన్నతులు రావాల్సిన వారికి ముందుగానే నవంబరు, డిసెంబరులో వచ్చాయి. కానీ అన్ని స్థాయిలలో, అన్ని శాఖల్లో ఇది జరగడం లేదు. దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు పెండింగ్‌లో ఉన్నాయని ఉద్యోగులు తెలిపారు. దీంతో త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరు

మొదటిపేజీ తరువాయి – రాజకీయ దుమారం చెలరేగింది. ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఘాటైన బహిరంగ లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవో 7ను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని అన్నారు. సీఎం, మంత్రులు రోడ్లపై తిరగలేరని ఆయన హెచ్చరించారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో విద్యావ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని కేటీఆర్ తన లేఖలో తీవ్రస్థాయిలో విమర్శించారు. "ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 7 ముమ్మాటికీ ఫీజుల పథకానికి పాతరేసేందుకు చేస్తున్న కుటిల ఎత్తుగడ. దీనివల్ల 14 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి వెళ్తుంది. ఇది నిరుపేద విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే వెన్నుపోటు చర్య" అని కేటీఆర్ అభివర్ణించారు. విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే ఈ జీవోను వెంటనే వెనక్కి తీసుకుని, విద్యార్థి లోకానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా కొనసాగించిందని గుర్తుచేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ పథకానికి గ్రహణం పట్టిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు బకాయిలను చెల్లించలేదని, ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు వేస్తామంటే ఎవరూ నమ్మరని కేటీఆర్ అన్నారు. బకాయిలు పేరుకుపోవడంతో 2500కు పైగా కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. నిధులు అడిగిన వారిని వన్–టైమ్ సెటిల్మెంట్, టోకెన్ల పేరుతో మభ్యపెట్టారని, నిరసన తెలిపితే విజిలెన్స్ దాడులతో బెదిరించారని ఆరోపించారు. ప్రభుత్వ అసమర్థ పాలన వల్లే గురుకులాల్లో 142 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ వేలాది మంది సరైన భోజనం లేక ఆసుపత్రుల పాలవుతున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "ఒకవైపు 3.75 లక్షల కోట్ల అప్పులు చేసిన ప్రభుత్వం, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మాత్రం ఒక్క రూపాయి విడుదల చేయకపోవడం దుర్మార్గం. రైతుబంధును మూడుసార్లు ఎగ్గొట్టి రైతులను దగా చేశారు. ఇప్పుడు ఫీజుల పథకానికి మంగళం పాడేందుకు దొడ్డిదారులు వెతుకుతున్నారు" అని కేటీఆర్ దుయ్యబట్టారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే తీవ్ర పరిణామాలుంటాయని కేటీఆర్ హెచ్చరించారు. "ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ చీకటి జీవోను వెంటనే రద్దు చేయాలి. లేదంటే 14 లక్షల మంది విద్యార్థులతో కలిసి కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తాం. ఇప్పటికే రైతుల ఆందోళనలతో రాష్ట్రం అట్టుడుకుతోంది. దీనికి విద్యార్థుల ఆగ్రహం కూడా తోడైతే ముఖ్యమంత్రి, మంత్రులు రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుంది" అని కేటీఆర్ తన లేఖలో స్పష్టం చేశారు.

# కవిత పార్టీపై కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – పర్యటనలో ఉన్న ఆయన కవిత ఏర్పాటు చేసిన పార్టీపై స్పందిస్తూ ఓ వీడియోను విడుదల చేశారు. ఆమెతో పార్టీని ఎవరు పెట్టించారో అందరికీ తెలుసని, అందుకే మాజీ ప్రజాప్రతినిధులు ఎవరూ ఆ పార్టీలో చేరడం లేదని అన్నారు. అవినీతి, కుటుంబ, కుల పార్టీలను ఎవరూ నమ్మవద్దని కోరారు. ఆమె స్థాపించిన పార్టీ వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని విమర్శించారు. కేవలం తండ్రితో ఉన్న గొడవ కారణంగానే ఆమె పార్టీని ఏర్పాటు చేశారు తప్ప మరో కారణం లేదని అన్నారు. తాను అమెరికా పర్యటనలో బిజీగా ఉన్నానని, అందువల్లే తెలంగాణ రాజకీయాలపై దృష్టి సారించలేకపోయానని పేర్కొన్నారు. గతంలో కవిత తన తండ్రిని ముఖ్యమంత్రి పదవి అడిగారని, అందుకు కేసీఆర్ నిరాకరించారని పేర్కొన్నారు. 2008లోనే కవిత తన వద్దకు వచ్చి పార్టీ కోసం రూ.10 కోట్లు ఇవ్వాలని అడిగారని, తాను రూ.15 కోట్లు ఇవ్వాలనుకున్నానని చెప్పారు. కానీ కవితకు ఒక్క రూపాయి కూడా ఇవ్వవద్దని కేసీఆర్ కోరడంతో ఆగిపోయానని చెప్పారు. తన ఆస్తులను కాపాడుకోవడం కోసమే కవిత పార్టీని ఏర్పాటు చేశారని ఆరోపించారు. దోచుకున్న డబ్బుల విషయంలో షర్మిలకు ఎలాగైతే అన్నతో విభేధాలు వచ్చాయో, కవితకు తన కుటుంబంతో అలాగే వచ్చాయని అన్నారు.

**అమెరికా, ఇరాన్ యుద్ధంపై..**

అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతోన్న యుద్ధాన్ని ఆపేందుకు తాను డొనాల్డ్ ట్రంప్‌తో చర్చలు జరిపే పనిలో ఉన్నానని అన్నారు. ఈ యుద్ధం ఆగకపోతే ప్రపంచవ్యాప్తంగా ఉన్న 850 కోట్ల మంది తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్‌తో పాటు ఎందరో దేశాధినేతలు తన సలహాలు, సూచనలు తీసుకుంటారని వ్యాఖ్యానించారు. తాను అప్పులు తీసుకువచ్చి తెలుగు రాష్ట్రాలను అభివృద్ధి చేయగలనని చెప్పారు.

# తెలంగాణ కేబినెట్‌లో భారీ మార్పులు..?

మొదటిపేజీ తరువాయి – ముఖ్యంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి లాంటి నేతలు మంత్రి పదవి కోసం హైకమాండ్‌పై ఒత్తిడి కూడా పెంచుతున్నారు. గతంలో పార్టీ హైకమాండ్ మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చిందని.. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతున్నారు. మే నెలలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే ప్రచారం నేపథ్యంలోనే మంత్రి రాజ్ గోపాల్ రెడ్డి రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మంత్రి పదవి వస్తుందని నమ్మకం తనకు ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే రెడ్డి కోటాలో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కూడా మంత్రి పదవి కోసం సీరియస్ గా ప్రయత్నాలు చేస్తుండటంతో.. రాజ్ గోపాల్ రెడ్డికి ఇస్తారా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. అయితే ప్రస్తుతమున్న మంత్రుల్లో ఇద్దరు లేదా ముగ్గుర్ని తప్పిస్తే.. రాజ్ గోపాల్ రెడ్డి.. బెర్త్ ఖాయంగా కనిపిస్తోంది. మరోవైపు మంత్రి పదవి కోసం ఎమ్మెల్సీ విజయశాంతి కూడా గట్టి ప్రయత్నాలే చేస్తున్నారని సమాచారం. రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ద్వారా.. మంత్రి పదవి కోసం హస్తిన పెద్దలతో టచ్ లోకి వెళ్లారట. అయితే మహిళా నేత కావడం.. బీసీ కూడా కావడంతో మంత్రి దక్కుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఈఓ మంత్రి పదవిని ఎస్సీ సామాజికవర్గానికి ఇవ్వాలని హైకమాండ్ భావిస్తే.. మాత్రం.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పేరును సీరియస్ గా పరిశీలిస్తున్నట్టు తెలుస్తోంది. మరోవైపు మంత్రివర్గంలో ఎస్టీలకు అవకాశం లేకుండా పోయింది. దాంతో ఈసారి ఓ ఎస్టీ నేతకు మంత్రి పదవి ఇచ్చే అంశాన్ని హైకమాండ్ సీరియస్ గా పరిశీలిస్తోందట. రాష్ట్రంలో ఎస్టీల జనాభా పెరిగిన నేపథ్యంలో వారికి ఓ పదవి ఇచ్చే ఆలోచనలో ఉందట. అయితే మంత్రి పదవి రేసులో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్ర నాయక్, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్లను హైకమాండ్ పరిశీలన చేస్తోందట. కానీ ఉన్నవే రెండు పదవులు కావడంతో.. ఈ పదవులు ఎవరికి ఇస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. మొత్తంగా ఈసారి మంత్రివర్గంలో ఇద్దరు లేదా ముగ్గురు మంత్రులను తప్పిస్తారనే చర్చ జరుగుతోంది. రెండున్నరేళ్లుగా కొందరు మంత్రుల ఫర్మార్మెన్స్ ఊహించిన స్థాయిలో లేదని పార్టీ హైకమాండ్ భావిస్తోందట. మరోవైపు కొందరు మంత్రులు తరచూ వివాదాల్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురికి పదవుల నుంచి తప్పించి.. వారికి పార్టీ పదవులు కట్టబెట్టే ఆలోచనలో పార్టీ పెద్దలు ఉన్నారని సమాచారం. మరో రెండేళ్ల తర్వాత తిరిగి అధికారం నిలబెట్టుకోవాలంటే ఈసారి కొందరు మంత్రులకు పార్టీ పదవులు కట్టబెట్టి.. పార్టీని మరింత గ్రౌండ్ లెవల్ కు తీసుకెళ్లే ఆలోచన చేస్తున్నారట. అయితే పార్టీ పదవుల నుంచి ఎవరెవర్ని తప్పిస్తారనేది మాత్రం.. మరో వారం రోజుల్లో క్లారిటీ వస్తుందని అంటున్నారు.. ఏదీ ఏమైనా హస్తం పార్టీలో పదవుల భర్తీ మరోసారి హాట్ టాపిక్ అవుతోంది.

# సీట్లు, మ్యాజిక్ ఫిగర్ లెక్కలు ఇవే!

మొదటిపేజీ తరువాయి – పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. మొత్తం 824 సీట్ల ఫలితాలు సాయంత్రం నాటికి స్పష్టమవ్వనున్నాయి. ఐతే.. కౌంటింగ్ మొదలైన 2, 3 గంటల్లోనే ఆధిక్యాలను బట్టీ.. మనకు ఓ పిక్చర్ వచ్చేస్తుంది. సో.. మనకు థ్రిల్ మొత్తం మధ్యాహ్నం లోపే ఉంటుంది. ఇవి కేవలం ఎన్నికల ఫలితాలు కాదు.. సాధారణ ప్రజల జీవనాలు, ఉపాధి, అభివృద్ధి, భద్రతపై ప్రభావం చూపే నిర్ణయాలు. ఈ ఎన్నికలు 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రధాన పరీక్షగా పరిగణిస్తున్నవి. ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ లో లైవ్ అప్‌డేట్స్ అందుబాటులో ఉంటాయి. అలాగే.. న్యూస్18 తెలుగులో కూడా మనం లైవ్ అప్‌డేట్స్ చూడవచ్చు. మనం ఎన్నికల సంఘం ఆధారాలతో, అధికారిక సమాచారంతో వివరాలు చూద్దాం.

అసోం: 126 సీట్లు. మ్యాజిక్ ఫిగర్. 64. ఇప్పటికి నేతృత్వంలోని అధికారంలో ఉంది. హిమంత బిశ్వ శర్మ సీఎం. ప్రధాన పోటీ.. చీణూ జం కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమితో ఉంది. మూడోసారి మళ్లీ చీణూ రావచ్చనే అంచనాలున్నాయి.

కేరళ: 140 సీట్లు. మ్యాజిక్ ఫిగర్ 71. ఎణఖీ (పినరయి విజయన్) అధికారంలో ఉన్నారు. ప్రధాన పోటీ (కాంగ్రెస్) జం చీణూ. ఇక్కడ త్రిముఖ పోటీ తీవ్రంగా ఉన్నా.. ఎగ్జిట్ పోల్స్ మాత్రం ఎక్కువగా ఖణఖీ రావచ్చని అంచనా వేశాయి.

తమిళనాడు: 234 సీట్లు. మ్యాజిక్ ఫిగర్ 118. ఐవీఖ నుంచి సీఎంగా వీ.ఖ. స్టాలిన్ అధికారంలో ఉన్నారు. ప్రధాన పోటీ: ఐవీఖం జం టీవీకే (సోలో)గా ఉంది. అంటే త్రిముఖ పోరు ఉంది. ఈ ఎన్నికల్లో టీవీకే బిగ్ డిస్టర్బర్‌గా ఉద్భవించింది. అంటే ఎవరికీ మెజార్టీ రాకుండా హంగ్ వస్తుందేమో అనే సందేహాలు ఉన్నాయి.

పశ్చిమ బెంగాల్: 294 సీట్లు ఉండగా.. 293కి కౌంటింగ్ ఉంది. ఒక్క సీటుకి రీపోల్ ఉంటుంది. మ్యాజిక్ ఫిగర్ 148. ఈ మ్యాజిక్ ఫిగర్ మాత్రం 294 సీట్లకి సంబంధించి ఉంది. నుంచి సీఎంగా మమతా బెనర్జీ అధికారంలో ఉన్నారు. నాలుగోసారి పవర్ కోసం ప్రయత్నిస్తున్నారు. ప్రధాన పోటీ.. ఎవీజ జం దీఖూగా ఉంది. ఇది అతి ప్రధాన యుద్ధక్షేత్రంగా ఉంది. ఎక్కువగా బీజేపీ రావచ్చనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలున్నాయి.

**పుదుచ్చేరి:**

30 ఎన్నికైన సీట్లు ఉన్నాయి. కానీ మొత్తం 33 ఉంటాయి. వాటిలో 3 నామినేటెడ్ సీట్లు ఉంటాయి. మ్యాజిక్ ఫిగర్ 17 లేదా 16ం ఉంటుంది. (చీ. రంగస్వామి) అధికారంలో ఉంది. ప్రధాన పోటీ: గా ఉన్నా.. మళ్లీ ఎన్డీయే రావచ్చనే అంచనాలున్నాయి.

కౌంటింగ్ వివరాలు: ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్స్‌తో మొదలవుతాయి, తర్వాత జుఎవీలు లెక్కిస్తారు. అధికారిక ఫలితాలు సాయంత్రం 5 గంటల్లోగా రావచ్చని ఆశిస్తున్నారు. ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల వివరాలు రాష్ట్ర వారీగా వేర్వేరుగా ఉన్నాయి. వందల సంఖ్యలో స్ట్రాంగ్ రూమ్‌లు ఉండగా.. భారీ భద్రత కల్పించారు.

అసోం: దీఖూ మళ్లీ అధికారం నిలుపుకుంటే అభివృద్ధి, సరిహద్దు భద్రత కొనసాగుతాయి. కాంగ్రెస్ గెలిస్తే సామాజిక సమతౌల్యం మారవచ్చు. సాధారణ ప్రజలకు టీ, ఆయిల్, ఉపాధి సంబంధిత పథకాలు ప్రభావితం అవుతాయి.

కేరళ: ఎణఖీ మూడోసారి గెలిస్తే కమ్యూనిస్ట్ మోడల్ కొనసాగుతుంది. ఖణఖీ వస్తే సెంట్రిస్ట్ పాలసీలు ఉంటాయి. ఆరోగ్యం, విద్యపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది.


తమిళనాడు: ఐవీఖ రెండో టర్మ్‌తో ద్రవిడ మోడల్ కొనసాగుతుంది. బలం చూపిస్తే యువత, సినిమా రాజకీయాలు కొత్త మలుపు తిరుగుతాయి. ఉద్యోగాలు, రైతు సంక్షేమం కీలకంగా ఉంటుంది. అన్నాడీఎంకే, బీజేపీ కూటమి వస్తే.. ద్రవిడ మోడల్, కేంద్ర నిర్ణయాలతో పాలన సాగుతుంది.

బెంగాల్: ఫలితం దేశవ్యాప్త రాజకీయాలను మార్చేస్తుంది. మహిళా భద్రత, ఉపాధి, పరిశ్రమలు ప్రజలకు ముఖ్యం. తృణమూల్ గెలిస్తే.. దీదీ.. ఇండియా కూటమిని తేలిగ్గా తీసిపారేసే పరిస్థితి రావచ్చు. తానే ఆ కూటమిని నడిపిస్తాను అనే పరిస్థితి రావచ్చు. అదే బీజేపీ వస్తే.. సరిహద్దుల నుంచి ఇతర దేశీయుల రాకను బలంగా అడ్డుకునే ఛాన్స్ ఉంటుంది.

పుదుచ్చేరి: చిన్న కేంద్ర పాలిత ప్రాంతం.. కానీ చీణూ పోటీ దక్షిణ భారతదేశ రాజకీయ ధోరణిని సూచిస్తుంది.

ఈ ఎన్నికలు ప్రజలకు ఎంత ముఖ్యం? ఉదాహరణకు, బెంగాల్‌లో మార్పు వస్తే పరిశ్రమలు, ఉద్యోగాలు పెరగవచ్చు లేదా స్థిరత్వం కొనసాగవచ్చు. తమిళనాడులో కొత్త పార్టీ బలం పొందితే యువకుల ఆకాంక్షలు మారవచ్చు. ఇలా ప్రతీ రాష్ట్రంలోనూ మార్పులు రావచ్చు.

# వైద్య పరీక్షలను ఏడాదికి ఒకసారి చేయించుకుంటే సరిపోదా.. ఎందుకు..?



ప్రస్తుత జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేవలం సంవత్సరానికి ఒకసారి చేసే హెల్త్ చెక్‌ప్‌లపై మాత్రమే ఆధారపడడం సరిపోదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరంలో ఏదైనా అసహజ లక్షణం కనిపించినప్పుడు లేదా ఏదో తేడాగా ఉంది అనే భావన కలిగినప్పుడు, తదుపరి వార్షిక పరీక్ష వరకు వేచి ఉండకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం అవసరమని వారు సూచిస్తున్నారు. ప్రత్యేకంగా కుటుంబంలో ఇప్పటికే వ్యాధుల చరిత్ర ఉన్నవారు లేదా మధుమేహం, రక్తపోటు వంటి రిస్క్ ఫ్యాక్టర్స్ ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఇలాంటి వారికి వైద్యులు ప్రతి 3 నుంచి 6 నెలలకు ఒకసారి పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఇది వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రించడానికి సహాయపడుతుంది.


**ప్రివెంటివ్ అవేర్‌నెస్..**

అదే విధంగా ప్రివెంటివ్ అవేర్‌నెస్ అంటే కేవలం టెస్టులు చేయించుకోవడం మాత్రమే కాదు, శరీరాన్ని అర్థం చేసుకోవడం, చిన్న మార్పులను గుర్తించడం, సమయానికి చర్యలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనవి. జీవనశైలి సంబంధిత వ్యాధులను తొలిదశలో గుర్తిస్తే, వాటిని నియంత్రించడం లేదా కొన్ని సందర్భాల్లో పూర్తిగా తగ్గించడం కూడా సాధ్యమవుతుంది.

**ప్రతి ఏడాది చేయించుకోవాలి..**

వార్షిక హెల్త్ చెకలు ఆరోగ్య స్థితి గురించి ఒక సమగ్ర దృశ్యాన్ని ఇస్తాయి. కానీ అవి ఒక్కటే సరిపోవు. నిజమైన ఆరోగ్య సంరక్షణ రోజువారీ జీవనశైలిలో తీసుకునే నిర్ణయాలు, అలవాట్లు, శరీరంలో మార్పులను గమనించే శ్రద్ధలో ఉంటుంది.కాబట్టి ప్రతి ఏడాది హెల్త్ చెక్‌ప్ చేయించుకోవడం మంచిదే. అయితే అదే ఒక్కటిపై ఆధారపడకుండా, ఏడాది పొడవునా శరీర సంకేతాలను గమనిస్తూ, అవసరమైనప్పుడు వెంటనే స్పందించడం ఎంతో ముఖ్యం. ఎందుకంటే జీవనశైలి వ్యాధుల విషయంలో అప్రమత్తతే ఆరోగ్యానికి నిజమైన రక్షణగా నిలుస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు.

# మర్యాద లేని రాజకీయం! కానిస్టేబుల్ ను బెదిరించిన మాజీ ఎమ్మెల్యే అనుచరుడు




ఖాకీపై ఖద్దరు జులుం: ట్రాఫిక్ క్లియర్ చేస్తున్న మహిళా కానిస్టేబుల్‌కు అవమానం!

"నేనెవరో తెలుసా?" అంటూ ట్రాఫిక్ నిబంధనలకు తూట్లు.. మహిళా కానిస్టేబుల్‌పై 'అనుచరుడి' హంగామా!

చటాన్‌పల్లి రైల్వే గేట్ వద్ద హైడ్రామా: నిబంధనలు చెబితే నిప్పులు చెరిగిన రాజకీయ నేత!

అండ చూసుకుని అరాచకం.. విధి నిర్వహణలో ఉన్న మహిళా కానిస్టేబుల్ జులుం ప్రదర్శించిన లీడర్!

**నిజం న్యూస్ షాద్‌నగర్, చటాన్‌పల్లి మే 3:** రాజకీయ అండదండలు ఉంటే చాలు చట్టం తన జేబులో ఉంటుందని భావించే కొందరు నాయకుల ప్రవర్తన నేడు ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. షాద్‌నగర్ పరిధిలోని చటాన్‌పల్లి రైల్వే గేట్ సమీపంలో విధి నిర్వహణలో ఉన్న ఓ మహిళా కానిస్టేబుల్‌కు చేదు అనుభవం ఎదురైంది.

**అసలేం జరిగిందంటే:** చటాన్‌పల్లి రైల్వే గేట్ వద్ద ట్రాఫిక్ రద్దీ విపరీతంగా ఉండటంతో, మండుటెండను సైతం లెక్కచేయకుండా ఓ మహిళా కానిస్టేబుల్ వాహనాలను క్రమబద్ధీకరిస్తున్నారు. అదే సమయంలో, ఒక మాజీ ప్రజాప్రతినిధికి ప్రధాన అనుచరుడిగా చలామణి అవుతున్న ఒక రాజకీయ నాయకుడు తన వాహనాన్ని ఏమాత్రం నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్‌లో తీసుకువచ్చారు. దీనివల్ల మిగిలిన వాహనాలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా ట్రాఫిక్ మరింత జామైంది.

**మహిళా కానిస్టేబుల్ కు బెదిరింపులు:** రాంగ్ రూట్‌లో రావడం వల్ల ఇబ్బందులు కలుగుతాయని, సరైన మార్గంలో రావాలని సదరు మహిళా కానిస్టేబుల్ మర్యాదపూర్వకంగా కోరారు. అయితే, ఆ సూచనను స్వీకరించాల్సింది పోయి, సదరు నేత తన 'రాజకీయ బలాన్ని' ప్రదర్శించారు. "నేనెవరో తెలుసా? బరాబర్ రాంగ్ రూట్‌లోనే వస్తాను, ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ విధి నిర్వహణలో ఉన్న మహిళా అధికారిని అందరి ముందూ బెదిరించడం స్థానికులను విస్మయానికి గురిచేసింది.

**స్థానికుల ఆగ్రహం:** కనీసం ట్రాఫిక్ సిగ్నల్స్ కూడా లేని చోట, మండుతున్న ఎండలో నిలబడి ప్రజల కోసం కష్టపడుతున్న ఒక మహిళా ఉద్యోగి పట్ల ఇంతటి అహంకార పూరిత ప్రవర్తన అవసరమా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సదరు వ్యక్తి ప్రవర్తనపై తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. చట్టం అందరికీ ఒక్కటేనని, రాజకీయం ముసుగులో విధి నిర్వహణకు ఆటంకం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మే 4,నుండి ప్రతి సోమవారం అలంపూర్ చౌరస్తాలో,ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



అలంపూర్ **మే 03 నిజం న్యూస్:** అలంపూర్ చౌరస్తా వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో ప్రతి సోమవారం ఆర్డీఓ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజావాణి ఉంటుందని,అన్ని శాఖలకు చెందిన డివిజన్ స్థాయి అధికారు లందరూ అందుబాటులో ఉంటారని వివరించారు.ఈ కార్యక్రమం సజావుగా నిర్వహణ కోసం అలంపూర్ డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి మరియు ఉండవెల్లి డిప్యూటీ తహసీల్దార్ జి. వెంకట రమణలను పర్యవేక్షణ అధికారులుగా నియమించినట్లు తెలిపారు.ప్రజల ఫిర్యాదులను సిజిజి ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి,అంగీకార పత్రం ఇవ్వడం మరియు సంబంధిత శాఖలకు పంపించే ప్రక్రియను వీరు పర్యవేక్షిస్తారని తెలిపారు.సంబంధిత డిప్యూటీ తహసీల్దార్లు తమ మండలాల నుంచి కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి వివరాలు వెంటనే తెలియజేయాలని సూచించారు. అలంపూర్, ఉండవెల్లి తహసీల్దార్లు కార్యక్రమం కోసం కంప్యూటర్లు,ప్రింటర్లు,ఇంటర్నెట్, స్టేషనరీతో పాటు ప్రజలకు నీడ, కూర్చునే సౌకర్యం మరియు తాగునీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ విభాగాలకు చెందిన డివిజన్ స్థాయి అధికారులను తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు చేయాలని,వారు ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ఫిర్యాదుపై చర్యల నివేదికలు, మధ్యంతర సమాధానాలు మరియు తుది నివేదికలను గరిష్టంగా 30 రోజుల లోపు పోర్టల్‌లో నమోదు చేయడం తప్పనిసరి అని ఆదేశించారు.

# ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తం

-పట్టించుకోని మున్సిపల్ అధికారులు.

-తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ఉండలేమంటూ స్థానికుల ఆవేదన.



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మే 3:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ షంషీగూడ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ మజీద్ గల్లి లైన్ బ్లాక్ నెంబర్ 143 నివాస గృహాల మధ్య తీవ్రమైన దుర్గంధంతో ఇళ్లలో ముక్కుమూసుకొని ఉండాల్సిన దుస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గత మూడు నెలలకు పైగా ఎల్లమ్మ బండ పరిసరాల్లో డ్రైనేజీ లీకేజీలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే వార్డు, మున్సిపల్ కార్యాలయంలో ఒకటికి, రెండుసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుల నిర్లక్ష్యం, సిబ్బంది నిర్వాకం శాపంగా మారిందని ఆ డివిజన్ ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. రోడ్లపై చెత్తంతా నెలల తరుబడి పేరుకపోవడంతో గాలి వీచిన సమయంలో తీవ్రమైన దుర్వాసన వెదజల్లుతోందని, అప్పుడు ఇళ్లలో శ్వాస తీసుకోలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు.మురికి నీరు కాలనీలో రోడ్లపైనే పొంగి పొర్లుతూ ఉండటం వలన దోమలు, పందులు,స్వైర విహారం చేయడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఈ దుర్గంధం కారణంగా చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని తీవ్రమైన ఆవేదన వ్యకం చేస్తున్నారు. చుట్టు పక్కల వారు సైతం రాత్రి వేళల్లో వచ్చి ఇక్కడి చెత్తను పడేసి వెళ్తున్నారని వాపోతున్నారు.ఈదురు గాలులకు చెత్తంతా ఇళ్లలోకి వస్తుండటం మరింత ఇబ్బందులకు గురి చేస్తుందని పేర్కొంటున్నారు. మున్సిపల్ సంబంధిత పారిశుధ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకవెళ్లినా ప్రయోజనం ఉండటం లేదని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి,ఈ ప్రధాన సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇక్కడ సరైన డ్రైనేజీ పైప్‌లైన్ వ్యవస్థ లేకపోవడం, తరచుగా డ్రైనేజీ లీకేజీలు, పూడిక తీయకపోవడం ప్రధాన సమస్యగా ఉంది. స్థానిక ప్రజలు జిహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదని, వెంటనే డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మున్సిపల్ అధికారలు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.



## తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

జిఎంపిఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య

తిరుమలగిరి **మే 03 నిజం న్యూస్:** అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం దిక్కుతోచని స్థితిలో రైతులు తేదీ 3 5 2026 మధ్యాహ్నం 3 గంటలకు అకాల వర్షంతో అతలాకుతులమైన ఐకెపి సెంటర్లుపోసిన ధాన్యం ప్రభుత్వం రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో ఐకెపి సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగినది కానీ ఐకెపి సెంటర్లో రైతులు ధాన్యం ఎండపోసుకోవడానికి పట్టాలు లేక అకాల వర్షం వస్తే ధాన్యాన్ని తడవకుండా కప్పడానికి సరైన పట్టాలు లేక కనీస ఐకేపీ సెంటర్లో మౌలిక వసతులు లేక ఈరోజు అకాల వర్షానికి ధాన్యమంతా తడిసిపోవడం జరిగింది ఐకేపీ సెంటర్లో సుమారు నెలరోజుల నుండి ధాన్యం పోసినప్పటికీ ఐకెపి సెంటర్ నిర్వాహకుల అధికారుల లోపం వల్ల ఈరోజు రైతు దిక్కులేని స్థితిలో ఉన్నాడు ఐకెపి సెంటర్కు తెచ్చిన ధాన్యాన్ని తొందరగా కాంటాలు పెట్టి లోడు చేసినట్లయితే ఈరోజు రైతులకు ఇంత ఇబ్బంది జరిగేది కాదు ఇదంతా జరగడానికి అధికారుల నిర్లక్ష్యలోపమని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది ఐకెపి సెంటర్ లో పోసిన ధాన్యాన్ని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది ధాన్యము తడిసిన పేరుతో రైతులను దగా చేయాలని చూస్తే రైతుల ను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జి.ఎం.పి.ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## జర్నలిస్టు గణేష్ ను పరామర్శించిన ఈరవత్రి రాజశేఖర్..



ఆర్మూర్, ప్రతినిధి **మే 03 నిజం న్యూస్:** వి సురేష్ బాబు ఆర్మూర్ పట్టణ కేంద్రంలో ఇటీవల హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో శాస్త్ర చికిత్స ఆపరేషన్ చేయించుకున్న జర్నలిస్టును శనివారం ఆర్మూర్ పట్టణం మహాలక్ష్మి కాలనీలో నివాసముంటున్న గణేష్ గౌడ్, ఈ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చైర్మన్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్, ఫౌండేషన్ సభ్యులు ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు ఫౌండేషన్ తరపున ఈరవత్రి రాజశేఖర్ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈరవత్రి రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పది అన్నారు. చీకట్లో జరుగుతున్న అన్యాలను ఎప్పటికప్పుడువెలుగులోకి తీసుకొచ్చి ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా విధులు నిర్వహిస్తున్న వారి పాత్ర అమోఘం అని అభివర్ణించారు. శాస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్ట్ త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కొండి రామచందర్, నూకల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన, ఎమ్మెల్యే



**మే 03 నిజం న్యూస్:** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు,వివాహ వేడుకలకు,ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పాల్గొని నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ పటేల్ ప్రభాకర్ రెడ్డి గారు, నాయకులు వంట భాస్కర్, హనుమంతు, తిమ్మలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వివాహానికి వేడుకకు హాజరైన. సరిత తిరుపతయ్య



మల్దకల్ **మే 03 నిజం న్యూస్:** గట్టు మండలం గొర్లఖాన్ దొడ్డి గ్రామానికి చెందిన కీ"శే"రామన్ గౌడ్ శ్రీమతి జయలక్ష్మి కుమారుడు, ఈ ఆంజనేయులు గౌడ్ వధువు సాహితి వివాహ వేడుక. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం,స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానందు..వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో.. జరిగిన వివిధ వివాహాలకు హాజరై, సరిత తిరుపతయ్య నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మల్లకల్ సర్పంచ్,పాలెం ఆనంద్ గౌడ్, వీరేష్ గౌడు,వీరన్న, నర్సింహులు కృష్ణయ్య గౌడ్,సాయన్న గౌడ్ రామన్ గౌడ్ కురువ మల్లయ్య కిష్టప్ప మల్లేష్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## పలు వివాహ వేడుకకు హజరైన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు





**మే 03 నిజం న్యూస్:** ఈరోజు అలంపూర్ నియోజకవర్గంలోని అయిజ మండలం, తొత్తినోనిదొడ్డి గ్రామానికి చెందిన సర్పంచ్ ఎద్దుల రాముడు కుమారుడు ( వీరేష్ ఔవసం పల్లవి )ల శ్రీ శ్రీ శ్రీ గుండ్ల భీమరాయ స్వామి దేవాలయం నందు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి మానవ హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రతి జర్నలిస్ట్ బాధ్యత: సి ఆర్ మీడియా చైర్మన్ ఆలపాటి సురేష్



**నిజం న్యూస్ హైదరాబాద్, మే 3:** ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ పాత్రికేయులకు, శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, మానవ హక్కులు, ప్రజాస్వామ్యం పరిరక్షణలో స్వతంత్ర జర్నలిజం పాత్ర; జర్నలిస్టుల భద్రత అనే రెండు అంశాలు భూమికగా ఈ సంవత్సరం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం జరుపుతున్నారు. తాము ప్రతి రోజూ వృత్తి రీత్యా చేసే పని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమవుతుందన్న విషయాన్ని గుర్తుంచుకుని జర్నలిస్టులు వ్యవహరించాలని సురేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు




## ఆర్టీసీ బలోపేతానికి కృషి చేస్తున్న ప్రభుత్వం






**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మే 3:** ఈవీ బస్సులతో ఖర్చు తగ్గింపు, ఉద్యోగాల భద్రతకు భరోసా 1000 ఈవీ బస్సులు, కొత్త బస్ టెర్మినల్స్ నిర్మాణ ప్రణాళిక రూ.1000 కోట్ల బకాయిలు విడుదల, పెండింగ్ సమస్యల పరిష్కారం కార్మికులతో కలిసి ఆర్టీసీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## పార్కుల అభివృద్ధికి కృషి మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, మే 3:** కే పీ హెచ్ బీ కాలనీలో ఉన్నటువంటి ఖాళీ స్థలాలను ఆహ్లాదకరమైన పార్కులుగా అభివృద్ధి చేయడం జరిగిందని మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. కే పీ హెచ్ బీ కాలనీ ధర్మ రెడ్డి కాలనీ పేజ్ 1 లోని పార్కులను అభివృద్ధి చేసినందుకు మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ని ఆది వారం భారతీయ యోగ సంస్థాన్ సభ్యులు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు . స్థానిక ఎమ్మెల్యే కృష్ణారావు, అధికారుల సహకారంతో కాలనీలోని పార్కులన్నిటిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. చిన్నారులు, మహిళలు, యువతకు ఉపయోగపడేలా పార్కులను అభివృద్ధి చేశామన్నారు. కాలనీ అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న అసోసియేషన్ నేతలను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు గోపాల్, దీపక్, రామకృష్ణయ్య, సుబ్బరాయుడు, రాజు, సత్యవతి, సుధా, మహేశ్వరి, వనజ తదితరులు ఉన్నారు.

# భానుమూర్తి మన ప్రాణ దీప్తి!



సూర్యుడు అనంత చైతన్య స్వరూపుడు. అఖండ శక్తి సమన్వితుడు. కాలాన్ని నడిపించేదీ, కాల గమనాన్ని శాసించేదీ ఆయనే. గూటిలోని గువ్వపిట్టను మేల్కొలిపేదీ, నిద్రపుచ్చేదీ ఆయనే. మనలో జఠరాగ్నిని రగిల్చేదీ, కడుపు నింపేదీ కూడా ఆ ప్రత్యక్ష దైవమే. చెట్టూ పుట్టా జనమూ జలమూ అన్నిటికీ భాస్కరుడే బలం. అంతెందుకు, అవతార పురుషుడైన రామచంద్రుడికే అలసిన వేళ ఆలంబన అయ్యింది అద్భుతమని చెప్పుకోదగ్గ ఆదిత్య హృదయం. భానుడు సాక్షాత్తూ వేద స్వరూపుడు అంటుంది మంత్రం. ఆయన అనుగ్రహం అక్షయం. అందుకే ఆయన కదిలితే పండుగ. ఆయన మరలితే పర్వం. పన్నెండు రాశుల్లోనూ సంచరించే సూర్యుడు ఇప్పుడు మకర రాశిలో ప్రవేశిస్తున్నాడు. ఆ సందర్భాన్నే మకర సంక్రాంతిగా ఊరూవాడా జరుపుకొంటుంది. ఆయన ప్రసాదమైన ధాన్యపురాశుల్ని ముంగిట నింపుకొని ఆనందపు హేలలో మునిగితేలుతుంది. కాలగతి ఉత్తరాయణ పుణ్యకాలంలోకి అడుగిడుతున్న వేళ.. ఆ అక్షయ మూర్తికి అక్షర నీరాజనమిది. సప్తాశ్వ రథ ఆరూఢుడై భానుడు కదలి వస్తుంటే తెలిమంచు తెరలు తీస్తుంది. ఇలాతలం ఆప్యాయంగా ఆహ్వానం పలుకుతుంది. భోగిమంట ధూపమేస్తుంది. కళ్లాపి చప్పుళ్లు జేగంటలు మోగిస్తాయి. సప్తవర్ణాల ముగ్గులు బంగారు కిరణాలతో జతకూడి, సంరంభ సమాయత్తం చేస్తాయి. గొబ్బిళ్లు, చిక్కుళ్లు, రేగిపళ్లు సవినయంగా స్వాగతాంజలి ఘటిస్తాయి. సంక్రాంతి పండుగ అచ్చంగా సూర్యుడి పండుగే. సకల శుభంకరుడూ, సర్వ మంగళుడూ అయిన సూర్యుడు మరిన్ని మంగళాలను కలిగించే కాలానికి ప్రారంభం ఇది. అందుకే ప్రకృతినీ, మనిషినీ మమేకం చేస్తూ వేడుక చేసుకుంటాం ఇప్పుడు. నిరంతర చైతన్యశీలి అయిన సూర్యభగవానుడు మకర రాశిలో ప్రవేశించి, తన రథ గమనాన్ని ఈ రోజు ఉత్తర దిశగా మళ్లిస్తాడు. ఉత్తర దిశకు కుబేరుడు అధిపతి. దిక్కుల్లో ఉత్తమైనదిగా దీనికి పేరుంది. అందుకే ఈ సమయం ఉత్తరాయణ పుణ్యకాలమైంది. ఈనాటి నుంచే దేవతలకు పగలు ప్రారంభమవుతుంది. ఇప్పటినుంచి దక్షిణాయనం ప్రారంభమయ్యే వరకూ వారికి ఉదయ సమయం. అందుకే ఈ నెలల్లో పండుగలు ఎక్కువ. ఆధ్యాత్మిక ఉపాసకులకు పరమోత్తమ కాలం. దేవతల అనుగ్రహం మెండుగా లభించే ఈ సమయాన భానుడు ప్రచండుడుగా వెలుగులు విరజిమ్ముతుంటాడు. అనంతవిశ్వం నుంచి ఆధ్మాత్మిక తరంగాలను ఆయన కిరణాల ద్వారా జనులందరిపైనా కురిపించి తరింపజేస్తాడు.

### ఆయన రాకపోతే అంతమే

సూర్యుడు కాల స్వరూపుడు. సమయమూ భానుడూ వేరు వేరు కాదు. ఆదిత్యుడు ఆలస్యంగా ఉదయించే కాలాల్లో గడియారాలను ఓ గంట వెనక్కి మళ్లించడాన్నీ, ఆయన తొందరగా వచ్చే సమయాన వాటిని మళ్లీ అదే గంట

వ ం ం ద ం క ం

జరపడాన్నీ పాశ్చాత్య దేశాల్లో మనం గమనిస్తున్నాం. అంటే సూర్యుడి రథ చక్రానికి సమాంతరంగా గడియారం ముళ్లు నడుస్తాయి. నడవాలి కూడా! ఎందుకంటే, మనలో జీవశక్తిని మేల్కొలిపే ఆయన కిరణ శక్తి లేకపోతే శరీరం ఎలా పనిచేస్తుంది? అలాగని ఒక్క రోజూ, ఒక్క నిమిషమైనా ఆయన ఆలస్యం చేసిన దాఖలాలూ కనిపించవు. ఆ విషయం సూర్యోదయ సూర్యాస్తమయ సమయాలను పరిశీలిస్తే తేటతెల్లం అవుతుంది. ఏడాదిలో ఒక రోజు ఒక చోట ఎన్నింటికి ఉదయించి, ఎన్నింటికి అస్తమిస్తాడో మళ్లీ అదే రోజు ఠంచనుగా అదే సమయానికి తూరుపు వేదిక మీద వెలుగుల పువ్వుగా వికసిస్తాడు. అంటే 2025 జనవరి 1వ తేదీన హైదరాబాద్‌లో సూర్యోదయం 6:46 గంటలకు అయితే, 2035, 2050 అయినా సరే జనవరి ఒకటో తేదీ సూర్యోదయం 6:46 గంటలకే ఉంటుంది. అలాగే అస్తమయమూ. ఆ రోజు 5:53 సూర్యాస్తమయం అయితే మళ్లీ జనవరి 1 ఎప్పుడు వచ్చినా అదే సమయానికి పడమటి రేవున పయనమైపోతాడు. అంత నిక్కచ్చిగా ఉండబట్టే కాలాలు సక్రమంగా సాగుతున్నాయి. పంటలు పండి మనుషుల ఆకలి తీరుతున్నది. అదే సూర్యుడు ఒక్క 3 రోజులు కనిపించకపోతే వాయు మండలంలోని జలం ఘనీభవించి మంచు తుపాను చెలరేగుతుంది. భూమి అంతా అమాంతంగా చల్లబడిపోయి సమస్త ప్రాణికోటి అంతరించిపోతుంది. నిరంతరం ప్రభవించే వెచ్చటి కిరణాలతో మనల్ని చల్లగా కాపాడుతున్నాడు కనుకనే ఆయన ప్రత్యక్ష నారాయణుడు. భారతీయులు, భారతదేశం లాంటి పదాల్లోనే ఇక్కడి ప్రజలకు సూర్యుడు అంటే ఎంతో ప్రీతి అన్న విషయం దాగి ఉంది. భా అంటే ప్రకాశం, వెలుగు అనే అర్థాలున్నాయి. రతము అంటే ప్రేమ, ప్రీతి, మక్కువ. అలాగే భరతుడు అంటే అగ్నిహోత్రుడు. అంటే సూర్యుడే. భారతీయులు అంటే వెలుగు పైన మక్కువ కలిగిన వారు అని అర్థం. వెలుగు మరోపేరు అఖిల విద్యలకున్ అంటుంది శాస్త్రం. విద్యల మీదా, ఇంకా లోతుకు వెళితే జ్ఞానం మీదా మక్కువ కలిగిన వారు భారతీయులు. అందుకే భారతదేశం జ్ఞానభూమి అయింది. ఆ వెలుగుకు ప్రత్యక్ష స్వరూపుడు సూర్యుడు. అందుకే మన దగ్గర సూర్యుడికి దివాకర్, ప్రభాకర్, భాను, రవి, భాస్కర్, సూర్య, ఆదిత్య, తేజస్వి, సవిత, మిత్ర, అర్క, మార్తాండలాంటి పేర్లు లెక్కకు మిక్కిలి ఉంటాయి. ప్రపంచ వ్మాయంలో సూర్యుడికి ఇన్ని పేర్లు మరెక్కడా కనిపించవు. అదీ భారతీయులకు భానుడి మీద ఉన్న ప్రీతి. మన దేశంలో ఇప్పటికీ సూర్యుడిని చూడనిదే భోజనం ముట్టని వాళ్లు ఉన్నారు. మన దగ్గర వేదకాలంలోనే భూమికి సూర్యుడి నుంచి ఉన్న దూరాన్ని సుస్పష్టంగా లెక్కవేశారు. భూమి నుంచి 14.98 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉన్న సూర్యుడి కిరణాల ప్రయాణ వేగం ఒక సెకనుకు 3 లక్షల కిలోమీటర్లు, అవి భూమిని చేరడానికి పట్టే కాలాన్ని 8 నిమిషాలుగా అంచనా కట్టారు ఖగోళ శాస్త్రవేత్తలు. ఇక్కడ భారతీయులు పరమ పవిత్ర గ్రంథంగా భావించే రామాయణంలోని ఓ విషయాన్ని చెప్పుకోవాలి. బాల్యంలో హనుమంతుడు నారింజ రంగులోని సూర్యుణ్ని చూసి పండు అనుకుని, తిందామనే ఉద్దేశంతో అక్కడికి ఎగిరి వెళ్లాడట. అందుకోసం ఆయన వెళ్లిన దూరాన్ని, 'యుగ సహస్ర యోజన పరభాను' అని తులసీదాస్ హనుమాన్ చాలీసాలో చెబుతారు. దీన్ని లెక్క కడితే 'యుగం.. 12000 ఏళ్లు, సహస్రం.. 1000, యోజనం.. 8 మైళ్లు, మైలు 1.6 కిలోమీటర్లు వెరసి దాదాపు 15 కోట్ల కిలోమీటర్లు. ఇది 'భూమి నుంచి సూర్యుడికి ఉన్న దూరం 14.98 కోట్ల కిలోమీటర్లు' అని శాస్త్రవేత్తలు చెబుతున్న లెక్కకు అటూ ఇటుగా సరిపోతుంది.

### నెలకో సూర్యుడు

సనాతన హైందవ సంప్రదాయంలో సూర్యోపాసనకు ప్రత్యేక స్థానముంది. పంచాయతనాల్లో సౌరం ఒక ఆరాధనా పద్ధతి. అందులో సూర్యుడే ప్రధాన దేవత.

'నమస్సవిత్రే జగదేకచక్షుషే జగత్ప్రసూతి స్థితినాశహేతవే
త్రయీమయాయ త్రిగుణాత్మధారిణే విరించి నారాయణ శంకరాత్మనే'

'జగత్తుకు నీవే కన్ను. సృష్టి స్థితి లయలకు కారకుడివి. సత్వ రజో తమో గుణాలూ నీలోనే ఉంటాయి. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల సమైక్య మూర్తీ నమోస్తుతే' అంటూ ప్రార్థిస్తాం. భానుడు త్రిమూర్తుల సమైక్య రూపం కాబట్టే ప్రభాతంలో బ్రహ్మగా, మధ్యాహ్నం వేళ శివ స్వరూపుడిగా, సాయం సంధ్యలో విష్ణు రూపుడిగా కొలుస్తాం. భవిష్య, మార్కండేయ, బ్రహ్మాండ, విష్ణు పురాణాల్లో సూర్యమండల వర్ణన అద్భుతంగా ఉంటుంది. రామాయణ, మహాభారతాల్లో అనేక చోట్ల సూర్యుడి ప్రస్తావన కనిపిస్తుంది. ప్రశ్న, తైత్తరీయ, ఛాందోగ్య, బృహదారణ్యకాది ఉపనిషత్తులూ ఆయన్ను అమిత బలవంతుడిగా చూపించాయి. అసలు వేదమంతా కలుపుకొంటే సూర్యమండలమే. సూర్యుడి జననానికి సంబంధించి పురాణేతిహాసాల్లో పలు రకాల కథలు ఉన్నాయి. బ్రహ్మపురాణం ప్రకారం కశ్యప ప్రజాపతి, అదితి దంపతులకు సూర్యుడు జన్మించాడు. తల్లి కడుపులో ఉండగా సూర్యుడి వేడి వల్ల గర్భం విచ్ఛిన్నమవుతుంది. దైవానుగ్రహంతో ఆ గర్భం నుంచే సూర్యుడు ప్రభవించాడంటారు. అందుకే సూర్యుడిని మృతాండుడు, మార్తాండుడు అనే పేర్లతో పిలుస్తారు. సూర్యుడు ఒక్కడిగా కనిపించినా ఆయన చుట్టూ పెద్ద పరివారమే ఉంటుంది. ఏడు విభిన్న గణాలు ఉంటాయందులో. అందులో ద్వాదశ ఆదిత్యులు కూడా ఉన్నారు. మహాభారతం ప్రకారం.. వీళ్లంతా కశ్యప, అదితి సంతానమే. వీరి పేర్లు ధాత, మిత్ర, అర్యమ, ఇంద్ర, వరుణ, అంశు, భగ, వివస్వంత, పూష, సవిత, త్వష్ట, విష్ణు. వీళ్లు పన్నెండు మాసాల్లో సూర్యుడి శక్తిని పన్నెండు రకాలుగా భూమికి అందిస్తారు. ఇక మిగిలిన ఆరు గణాలు అప్సరస, రుషి, అసుర, సర్ప, యక్ష, గంధర్వులు. మొత్తంగా ఒక్కో సూర్యుడితో కలిసి వీళ్ల గణాల నుంచి ఒక్కొక్కరు ఒక్కో నెలను పరిపాలిస్తారు. ఆ కారణంగానే మాసాలు మారుతున్న కొద్దీ ప్రకృతితో మన అనుభూతి విభిన్నంగా ఉంటుంది.

### సీతమ్మ మనసుకు మందు

పవళించే భువనాలను తన పావన కిరణ స్పర్శతో మేలు కొలుపుతాడు భానుడు. ఆయన సరిగ్గా కనిపించని రోజు శరీరాన్ని బద్ధకం ఆవరిస్తుంది. రోజులపాటు భానుడి ప్రతాపం తగ్గిందా అది కుంగుబాటుగానూ మారుతుంది. అమెరికాలాంటి దేశాల్లో చలికాలంలో ప్రతి 10 మందిలో నలుగురిని మానసికమైన దిగులు ఆవరిస్తున్నదని అమెరికన్ సైకియాట్రీ అసోసియేషన్ ఒక అధ్యయనంలో వెల్లడించింది. అంతేకాదు తీవ్రమైన కుంగుబాటు, బైపోలార్ డిజార్డర్‌లాంటి సమస్యల బారిన పడుతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. ఐరోపా దేశాల్లోనూ ఈ సమస్య పెద్ద స్థాయిలోనే కనిపిస్తుంది. సూర్యరశ్మి సరిగ్గా సోకకపోతే శరీరంలో మెలటోనిన్, సెరటోనిన్ హార్మోన్ల స్థాయుల్లో తేడా రావడమే దీనికి కారణం. ఇవి నిద్రను, మనసుని ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సమస్యలు వచ్చినప్పుడు సూర్యరశ్మి లేదా అంతకు సమానమైన కాంతి కలిగిన ప్రత్యేక లైట్లతో దీనికి 'లైట్ థెరపీ' అనే చికిత్స చేస్తారు. మొత్తంగా చెప్పాలంటే మానసిక సమస్యలకూ సూర్యుడే మందు. ఈ విషయం రామాయణంలో సీత విషయంలోనూ కనిపిస్తుంది. సీతను క్షోభకు గురిచేయాలని భావిస్తాడు రావణుడు. రామలక్ష్మణుల మాయా తలలను తెచ్చి, యుద్ధంలో చంపానంటూ ఆమె ముందుంచుతాడు. వాటిని చూసి కంపించిపోతుంది సీత. తీవ్ర దుఃఖితురాలైన ఆమెతో అసలు నిజాన్ని చెబుతుంది విభీషణుడి కూతురు. అది అబద్ధమని తెలిసినా ఆమె దిగ్భ్రమ నుంచి బయటికి రాలేకపోతుంది. ఆ శోకం నుంచి విముక్తి పొందేందుకు ధ్యానంలోకి వెళుతుందామె. ప్రభాకరుడిని ఆశ్రయించు అంటూ మది నుంచి వచ్చిన సూచనతో సూర్యుడికి నమస్కారం చేస్తుంది. ఆ విధంగా కుంగుబాటు నుంచి బయటపడిందట. అంతేకాదు, అవసరమైనప్పుడు అనన్య సామాన్యమైన బలాన్నీ సూర్యుడు అందిస్తాడు. అజ్ఞాత వాసంలో ఉన్నప్పుడు ద్రౌపదిని చూసి మోహిస్తాడు కీచకుడు. ఏదో ఒక సాకుతో తన మందిరానికి రప్పించుకుంటాడు. అక్కడికి వెళ్లవలసిన తప్పని పరిస్థితి ఏర్పడ్డప్పుడు సూర్యుడికి నమస్కారం చేసుకుంటుంది ద్రౌపది. అప్పుడు తన గణాల్లోంచి ఓ రాక్షసుడిని ఆమె వెంట అదృశ్య రూపంలో పంపుతాడు ప్రత్యక్ష నారాయణుడు. అంతే కీచకుడు ద్రౌపది చేయి పట్టుకోగానే చప్పున దూరి తన పని పూర్తిచేస్తాడు. మహా బలవంతుడిగా పేరున్న కీచకుడు కూడా ద్రౌపది చేయి విదల్చగానే ఆమడదూరంలో ఎగిరిపడి, వణికి పోతాడు.

### సూర్యకాంతికీ బీఎంఐకీ సంబంధం

సూర్యకాంతికీ, మనం ఎత్తుకు-వయసుకు తగ్గ బరువు ఉండటానికీ సంబంధం ఉందని కొన్ని అధ్యయనాలు నిరూపిస్తున్నాయి. బాడీమాస్ ఇండెక్స్ (బీఎంఐ)గా పిలిచే ఇది చాలా కోణాల్లో మనం ఎండలో ఉండటం మీద ఆధారపడుతుంది. విటమిన్-డి అన్నది జీవక్రియ (మెటబాలిజం) బాగా జరగడానికి, తిన్న ఆహారంలోని క్యాలరీలు ఖర్చు అవ్వడానికి తోడ్పడుతుంది. విటమిన్-డి లోపం ఉన్న పిల్లల్లో జీవక్రియావేగం మందగించి ఊబకాయం తలెత్తుతున్నదట. మన శరీరంలోని లెప్టిన్ అనే హార్మోన్ ఆకలి లేదా, కడుపు నిండిన భావనలను నియంత్రిస్తుంది. ఇది సక్రమంగా విడుదలై పనిచేయడానికి సూర్యకాంతి సహకరిస్తుంది. ఉదయ, సాయంత్రాల్లో ఎండలో ఉండటం వల్ల బరువు నియంత్రణలో ఉండటం, గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గడాన్ని జంతువుల మీద చేసిన వివిధ ప్రయోగాల్లో గుర్తించారు. రోగనిరోధక శక్తిని పెంచేందుకు సూర్యరశ్మి ఎంతగానో సహకరిస్తుంది. మెదడు ఏకాగ్రంగా పనిచేయడానికీ, మనసు ఆహ్లాదంగా ఉండటానికీ ఇదే కీలకం. శరీర గాయాలను మాన్పడంలోనూ ఎండ ప్రధాన పాత్ర పోషిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఆస్తమాలాంటి ఎముక, శ్వాస సంబంధ వ్యాధుల నివారణకూ ఇది ఎంతగానో తోడ్పడుతుంది. ఇన్ఫెక్షన్లను దరిచేరనీయకుండా చేయడమే కాదు, మనలోని రకరకాల హార్మోన్లను నియంత్రణలో ఉంచేందుకూ ఇది మూలంగా పనిచేస్తుంది. అందుకే 'ఆరోగ్యం భాస్కరాధిచ్ఛేత్' అంటుంది శాస్త్రం. సూర్యుడు నమస్కార ప్రియుడు. ఆ కారణంగానే ఆరోగ్యం కోసం సూర్య నమస్కారాలను సూచిస్తుంది యోగ శాస్త్రం. సూర్య నమస్కారాలు మొత్తం 12 ఆసనాల సమాహారం. ఇందులో ప్రణామాసనంతో పాటు హస్త ఉత్థానాసనం, పాదహస్తాసనం, పర్వత, భుజంగాసనాల్లాంటివి ఉంటాయి. వీటన్నిటికీ ద్వాదశాదిత్యులకు సంబంధించిన మంత్రాలూ ఉంటాయి. అవి చదవడం, చదవకపోవడం అన్నది వ్యక్తిగత ఇష్టం. ఇక, ఉచ్ఛ్వాస నిశ్వాసలను సమన్వయం చేసుకుంటూ ఈ నమస్కారాలు చేయాలి. రక్తశుద్ధికి, రక్తప్రసరణ బాగా జరగడానికి, బరువు నియంత్రణలో ఉండటానికి, థైరాయిడ్, థైమస్‌లాంటి వివిధ గ్రంథులు సక్రమంగా పనిచేయడానికీ ఇవి బాగా ఉపకరిస్తాయి. వీటిలో ఒక్కొక్క ఆసనానికీ ఒక్కొక్క ప్రయోజనం ఉంటుంది. ఉదాహరణకు చేతులు పైకెత్తి వెనక్కి వంగి చేసే హస్త ఉత్థానాసనం వల్ల వెన్ను బలంగా అవుతుంది, నడుము నొప్పులు రావు. అలాగే నడుము వంచి అరచేతులతో పాదాలను పట్టుకునే పాదహస్తాసనం వల్ల గుండెకు రక్తం బాగా సరఫరా అవుతుంది. మైగ్రెయిన్, బీపీలాంటివి నియంత్రణలో ఉంటాయి. పెరిగే పిల్లలు వీటిని సాధన చేస్తే శరీరం దృఢంగా తయారవుతుంది.

### అక్షయ మూర్తి

జగత్తుకు మూలకర్తా, పోషకుడూ అయిన సూర్యనారాయణ మూర్తి అనుగ్రహం అక్షయం. అది మనకు పురాణేతిహాసాల్లో పలు సందర్భాల్లో ప్రస్ఫుటం అవుతుంది. మహాభారతంలో పాండవుల వనవాస ఘట్టంలో అలాంటి కరుణామృత ధార దర్శనమిస్తుంది. కుంతీ పుత్రులు, పరివారంతో కలిసి అడవులకేగినప్పుడు వాళ్ల వెంట రుషి ముని గణం కూడా బయల్దేరుతుంది. 'అయ్యో నేనే రాజ్యాన్ని వదిలి, కుటుంబంతో కలిసి కానలకు పోతున్నాను. మేమంటే ఏదో కందమూలాలు తిని జీవిస్తాం. మిమ్మల్ని నేనెలా పోషించగలను. అయినా ఈ రాజ్యానికి రాజు దుర్యోధనుడు మీరు ఆయనతో ఉండాలి కదా' అంటాడు ధర్మరాజు. 'మాకు పదవులతో పనేం ఉంది. ధర్మం వెంటే ఉంటాం, ధర్మం గెలవడం కోసం తపస్సు చేస్తాం' అని వాళ్లూ పాండవులతో పాటు కదిలారు. ఆ సందర్భంలోనే ధర్మరాజు సూర్యుణ్ని ఉపాసిస్తాడు. ఆయన అవసరాన్ని గ్రహించి, అద్భుతాలకే అద్భుతం అయిన 'అక్షయ పాత్ర'ను ప్రసాదిస్తాడు భానుడు. ఏ పదార్థం ఎంత కావాలన్నా ఇస్తూ, వేల మంది ఆకలి తీర్చే ఆ అమృతభాండం ఆయన అపార కరుణకు నిదర్శనం. అంతెందుకు, రోజుకు పన్నెండు బారువుల బంగారాన్నిచ్చే 'శమంతక మణి'ని సత్రాజిత్తుకు వరంగా ఇచ్చిందీ ఆదిత్యుడే. అందుకే ఆయన అక్షయమూర్తి. ప్రత్యక్షనారాయణుడిని ఉపాసిస్తే జయం, అక్షయ శుభం కలుగుతుందన్నది వేదవాక్కు.

### ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనమ్
### జయావహం జపేన్నిత్యమక్షయం పరమం శివమ్

అంటుంది ఆదిత్య హృదయంలోని మరో శ్లోకం. శాస్త్ర పరంగా జయం అంటే%ౌ% ధర్మ, అర్థ, కామ, మోక్షాలన్నిటా సంపూర్ణత్వాన్ని పొందడం. అలాంటి విజయవంతమైన జీవితాన్ని ప్రసాదించమని ఆ ప్రత్యక్ష నారాయణుడిని ఈ పండుగ వాకిట వేడుకుందాం%ౌ% సూర్య నారాయణా వేద పారాయణా అంటూ మనస్ఫూర్తిగా పాడుకుందాం!

### తేజోమయం ఆదిత్య హృదయం

శ్రీరామచంద్రుడు రావణాసురుడితో యుద్ధంలో ఉన్నాడు. ఈయన అవతార పురుషుడైతే ఆయన తపోసంపన్నుడు. అనేక వరాలు పొందినవాడు. అందుకే, యుద్ధ సమయంలో దెబ్బ తిన్నా మళ్లీ మళ్లీ బలం పుంజుకుని తిరిగి వస్తున్నాడు. దీంతో సాక్షాత్తూ రామభద్రుడికే ఓసారి విపరీతమైన అలసట ఆవరించిందట. ఆ సమయంలోనే రాముణ్ని సమీపిస్తాడు అగస్త్య మహర్షి. 'రామచంద్రా! నీకు అమిత బలప్రదాయిని అయిన ఓ దివ్య స్తోత్రాన్ని ఉపదేశిస్తాను దానివల్ల యుద్ధంలో నువ్వు ఇట్టే విజయం సాధించగలవు' అంటూ ఉత్సాహపరుస్తాడు. అలా అగస్త్యుడు రాముడికి ఉపదేశించిన మంత్రమే, సూర్యగీతగా ప్రసిద్ధి చెందిన'ఆదిత్య హృదయం'. ఇందులో సూర్యుడి వైభవం ఉంటుంది. ఆయన ఈ సృష్టికి చేస్తున్న మేలు ఉంటుంది. సూర్యుడి నామాల ప్రస్తావన కనిపిస్తుంది. భానుణ్ని కొలవడం వల్ల ఎంతటి మహత్తర ప్రయోజనాలు లభిస్తాయన్న వివరమూ ఉంటుంది. అందులో ఒక శ్లోకం ఇలా చెబుతుంది

**సర్వదేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః**
**ఏష దేవాసురగణాఁల్లోకాన్ పాతి గభస్తిభిః**

సూర్యుడు సర్వదేవాత్మకుడు. ఆత్మ అనే పదానికి స్వరూపం, శరీరం అనే అర్థం కూడా ఉంది. అంటే సర్వదేవతలకూ స్వరూపం ఈయనే. అందరికీ ఆత్మ ఇతడు. తేజస్వి అనే పదానికి కాంతి అనే కాదు, బీజశక్తి అనే అర్థం కూడా ఉంది. అంతమంది దేవతల ఏకీకృత రూపమైన ఈ పరమాత్మ సర్వజగత్తునూ తనలో దాగి ఉన్న బీజాలతో వ్యాప్తి చేస్తున్నాడు. రశ్మిభావనః అంటే రశ్ములను కలిగించువాడు. రశ్మి%ౌ% అంటే అన్నప్రదాత. రశ్ములు అంటే సర్వ జీవులనూ పోషించే సూర్య కిరణ శక్తులు. అవి పై నుంచి కిందకి వస్తూ ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. సూర్య రశ్ములను ప్రకృతి అంతా పొందుతుంది. సూర్యుడి వెలుగు తగలగానే అప్పటివరకూ మొగ్గలుగా ఉన్నవి పువ్వులుగా విచ్చుకుంటాయి. పక్షులు గూళ్లు వదులుతాయి. పర్వతాలు, ఇతర జడ పదార్థాలు, చెట్లూ పుట్టలూ వాటి వాటి ధర్మానుసారం రశ్ముల్ని తీసుకుంటాయి. మనిషి శరీరం ఒకలా స్వీకరిస్తుంది. అన్ని దిక్కులా వ్యాపించి ఉండే ఈ కిరణాల నుంచి వసువులు మొదలైన దేవతలు కూడా ఆహారాన్ని స్వీకరిస్తున్నారు. ఈ రశ్ములు ప్రతి జీవిలోకీ ప్రవేశిస్తాయి. దేవతల ఆహారమేమిటో వారికి, మన ఆహారం మనకు, జంతువుల ఆహారం జంతువులకు%ౌ% ఆయనే ఇస్తున్నాడు. కాబట్టి ఆయన తేజస్వీ రశ్మిభావనః. ఆ సూర్యుడే తన చుట్టూ వ్యాపించి ఉన్న దేవ అసుర గణాలతో, ఆయన కిరణాల ద్వారా ఈ భూమిని పాలిస్తున్నాడు. ఇందులో సూర్యుడు పరమేశ్వరుడు ఎలా అయ్యాడో చెప్పారు. ఇక, ఈ స్తోత్రాన్ని పారాయణం చేయడం వల్ల శుభాలకే శుభం జరుగుతుంది. దీర్ఘాయుష్షు, సంపద, బ్రహ్మ వర్చస్సు.. కలుగుతాయి. ఇది శోక వినాశిని, శత్రు నాశిని అని చెబుతాడు అగస్త్య మహర్షి. ఆయన మాట ప్రకారం రాముడు దీన్ని విని పఠనం చేశాడు. ఒకే ఒక్క దెబ్బలో రావణున్ని పడగొట్టి అఖండ విజయాన్ని సాధించాడు. అంతటి శక్తిమంతమైనది కాబట్టే సూర్య ఉపాసనా సంప్రదాయంలో దీనికి విశిష్ట స్థానముంది.


# ఘనం.. పీవీ వనం

## నేచురల్ ఆస్పిరిన్!



నోరూరించే దానిమ్మ పండు అందరికీ తెలిసిందే. పూతకొచ్చిన కాలంలో దానిమ్మ పొద ఎంతో అందంగా ఉంటుంది. ఈ పండు ఎరుపు, పసుపు రంగులు మిళితమై ఆకర్షణీయంగా కనిపిస్తుంది. అనేక సంప్రదాయ ఆచారాల్లో, ఔషధాల్లో దానిమ్మ పండు వినియోగిస్తున్నారు. మత విశ్వాసాల్లో ఇది సంపదకు చిహ్నం. సీమంతం వేడుకలో గర్భిణిని ఆశీర్వదించే ముత్తైదువలు అయిదు రకాల పండ్లతో ఒడినింపుతారు. వాటిలో దానిమ్మ పండు మొదటిది. ప్రాచీన కాలంలో నేటి ఇరాన్, ఉత్తర భారత భూభాగాల్లో దానిమ్మ పండేది. ఇక్కడి నుంచి ఇతర ప్రాంతాలకు విస్తరించిందీ చెట్టు. సమశీతోష్ణ వాతావరణంలో, వర్షపాతం తక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ ఎదుగుతుంది. ప్రపంచంలో అయిదు వందల పేర్లతో దానిమ్మ చెట్లున్నాయి. పొద ఎత్తు, పూలు, కాయ పరిమాణం, రంగు, రుచిని బట్టి ఒకే రకమైన దానిమ్మకు అనేక పేర్లున్నాయి. ఇందులో గింజలు గట్టిగా ఉండేవి, మెత్తగా ఉండేవి, అతి పుల్లగా ఉండేవి, కెంపు, తెలుపు, లేత ఆకుపచ్చలో ఉండే రకరకాల దానిమ్మలు ఉన్నాయి. ఇవి 11 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కంటే తక్కువ ఉష్ణోగ్రతను తట్టుకుని పెరుగుతాయి. మన దేశంలో దోల్కా, కంధారి, స్పానిష్ రూబీ, గణేష్, ఆలంది దానిమ్మ పండ్లు పండుతున్నాయి. దానిమ్మలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. శరీరంలోని కణాలను ధ్వంసం చేసే ఫ్రీరాడికల్స్ ప్రభావాన్ని ఇవి నివారిస్తాయి. దానిమ్మ రసానికి రక్తాన్ని పలుచన చేసే గుణం ఉంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అందువల్ల రక్తనాళాల్లో సరఫరా వేగవంతమవుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని నివారిస్తుంది. అందుకే దానిమ్మ ఫలాన్ని 'నేచురల్ ఆస్పిరిన్' అని పిలుస్తారు. రోజూ అర కప్పు దానిమ్మ రసం తాగితే గుండె జబ్బులు రావు. నొప్పులు తగ్గించడానికీ, దగ్గు, మూత్రాశయ వ్యాధులు, జీర్ణాశయ సమస్యలు, క్యాన్సర్ నివారణకు దానిమ్మ తోడ్పడుతుంది. ఆకలిని పుట్టిస్తుంది. పూలతో కూడా ఔషధాలను తయారు చేస్తారు. దానిమ్మ తొక్కను అద్దకం కుటీర పరిశ్రమల్లో రంగుల తయారీ కోసం ఉపయోగిస్తారు. దానిమ్మ కాయ, తొక్క నుంచి తీసిన ద్రావణం కీటక నాశినిగా ఉపయోగపడుతుంది.

# మన చుట్టూ పరిసరాల్లో పెరిగే ఈ మొక్క కనబడితే వెంటనే ఇంటికి తెచ్చుకోండి ఎందుకంటే



దవనం మొక్క గురించి అందరికీ తెలిసిందే. దీన్ని చాలా మంది తమ ఇంటి పెరట్లో పెంచుతారు. ఈ మొక్క ఆకులను పువ్వుల దండల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. దవనం ఆకులు అద్భుతమైన సువాసనను అందిస్తాయి. అందుకనే ఈ మొక్క ఆకులను పూల దండల్లో వాడుతుంటారు. అయితే దవనం మొక్క ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఈ ఆకులను ఆయుర్వేద, యునాని వైద్య విధానంలో పలు ఔషధాలను తయారు చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక దవనం ఆకుల నుంచి ప్రత్యేకంగా నూనెను తయారు చేస్తారు. ఇది అద్భుతమైన సువాసనను అందిస్తుంది. ఈ నూనె వాడితో మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. దవనం నూనె వల్ల ఎలాంటి లాభాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..

దవనం మొక్క అనేక ఔషధగుణాలను కలిగి ఉంటుంది. దీన్ని ఆధ్యాత్మిక పరంగా కూడా ఉపయోగిస్తారు. ఆయుర్వేదం, యునాని వైద్యంలోనూ దవనం మొక్కకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ మొక్క ఆకుల నుంచి తీసి నూనె అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దవనం నూనెను సవాసన కోసం ఉపయోగిస్తారు. ఈ నూనెను వాసన పీలుస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. దీంతో మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రాత్రి పూట ఈ మొక్క ఆకుల వాసన లేదా నూనె వాసనను పీలిస్తే మైండ్ రిలాక్స్ అయి చక్కగా నిద్ర పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. నిద్ర సమస్యలను తగ్గించడంలో దవనం నూనె లేదా ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి.

### చర్మ సమస్యలకు..

శరీరంపై వచ్చే దురదలు, దద్దుర్లను తగ్గించడంలోనూ దవనం నూనె అద్భుతంగా పనిచేస్తుంది. సమస్య చోట ఈ నూనెను రాస్తుంటే ఫలితం ఉంటుంది. దీంతో ఎలాంటి చర్మ సమస్యను అయినా సరే తగ్గించుకోవచ్చు. ముఖ్యంగా శరీరంపై వచ్చే దద్దుర్లు, పుండ్లు తగ్గిపోతాయి. గాయాలు కూడా త్వరగా మానిపోతాయి. మహిళలు ప్రసవం అనంతరం తమ పొట్టపై వచ్చే స్ట్రెచ్ మార్క్‌లను తగ్గించుకునేందుకు కూడా దవనం నూనె పనిచేస్తుంది. దీన్ని పొట్ట భాగంపై రోజూ మర్దనా చేస్తుంటే ఎలాంటి స్ట్రెచ్ మార్క్స్ అయినా సరే తగ్గిపోతాయి. మహిళలు ఈ నూనెను తరచూ వాడుతుంటే నెలసరి సరిగ్గా వస్తుంది. హార్మోన్ల సమస్యలు ఉండవు. అలాగే తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కావాలంటే కూడా ఈ నూనెను పొట్టపై మర్దనా చేయవచ్చు.